పాలనలో కాంగ్రెస్ ఘోరంగా విఫలం

- రైతు రణమాఫీ, 24 గంటల కరెంట్‌పై సరైన వైఖరి లేదు
- పాఠశాలలు ప్రారంభమై 15 రోజులైనా విద్యార్థులకు చేరని పుస్తకాలు
- బీఆర్ఎస్ నాయకులపై కక్షసాధింపు చర్యలు సరికాదు
- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

చేగుంటలోని ఎరువుల దుకాణాన్ని పరిశీలిస్తున్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి

వాసవి కన్యకాపరమేశ్వరి వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

చేగుంట, జూన్ 22: కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరి ఆరు నెలలైనా ప్రజా పాలనలో ఘోరంగా విఫలమైందని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి విమర్శించారు. చేగుంటలో శనివారం విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు అనేక ఇబ్బందులు కలిగిస్తున్నదన్నారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. ప్రతిపక్షనేతలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులు కూడా చేయనీయడం లేదని, గ్రామ పంచాయతీ శానిటేజర్ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందన్నారు. రైతు రుణమాఫీ, 24 గంటల ఉచిత విద్యుత్ అందించడంలో ఘోరంగా విఫలమైందన్నారు. పాఠశాలలు ప్రారంభమై 15రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు పుస్తకాలు పంపిణీ చేయలేదన్నారు. దుబ్బాక, తొగుట, మిరుదొడ్డిలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఉన్నప్పటికీ ఇన్‌చార్జి మంత్రిగా కొండ సురేఖ రానిదని, ఎలాంటి అభివృద్ధి పనులు చేయరాదని, ఉన్నతాధికారులకు ఆదేశాలు ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని పార్టీల ఎమ్మెల్యేలకు సముచిత న్యాయం, గౌరవం ఇచ్చిందన్నారు.

ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలి

ఎరువులు, విత్తనాలను అందుబాటులో ఉంచాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. చేగుంటలోని ఎరువుల దుకాణాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఎరువులు, విత్తనాల నిల్వలపై ఆరా తీశారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందించాలని సూచించారు. అనంతరం చేగుంటలో మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్ తండ్రి సుదర్శనం అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికొచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే తదితరులు పరామర్శించారు.

కన్యకాపరమేశ్వరికి కుంకుమార్చనలు

చేగుంటలోని వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ 19వ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేద పండితుడు సీతారామ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం, నగరేశ్వరస్వామికి విశేష ఫల పంచామృతాలతో అభిషేకం, అన్నదానం లాంటి పలు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమండ్ల నారాయణరెడ్డి, జిల్లా నాయకులు రంగయ్యగారి రాజిరెడ్డి, సుభాష్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, నాయిని రాజ్‌గోపాల్, నార్సింగి జడ్పీటీసీ బాణపుర కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు నగేశ్, రాజేశ్వర్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, తీగుల్ల వేణుగోపాల్‌శర్మ, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలి

చేగుంటలోని 330 సర్వే నంబర్‌లో ఉన్న భూమిని పేదలకు పంచాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డికి సీఐటీయూ నాయకురాలు బాలమణి వినతి పత్రం అందజేశారు. శనివారం చేగుంటకు వచ్చిన సందర్భంగా ఆయనను కలిశారు. మాజీ మిల్టెంట్‌తో పేరిట ఎకరంన్నర భూమిస్తే మూడెకరాలు కబ్జా చేసి కంపౌండ్ వాల్ కట్టారన్నారు. ఆమెతో శివరాజ్, నర్సింహులు, సత్యనారాయణ ఉన్నారు.

సామూహిక దీపాలంకరణలో పాల్గొన్న మహిళా భక్తులు

భగీరథ ఇంటింటి సర్వే 97 శాతం పూర్తి

- క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించాలి
- సర్వేపై గూగుల్ మీట్‌లో కలెక్టర్ రాహుల్‌రాజ్

గూగుల్ మీట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్

మెదక్, జూన్ 22(నమస్తే తెలంగాణ): జిల్లాలోని మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే 97 శాతం పూర్తయ్యిందని, మిగితాది సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ నుంచి జిల్లా మిషన్ భగీరథ, నల్లా కనెక్షన్లపై ఇంటింటి సర్వే తీరును గూగుల్ మీట్‌లో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిర్వహిస్తున్న మిషన్ భగీరథ నల్లాల సర్వే మండలాల వారీగా ప్రణాళికాబద్ధంగా పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పథకంతో ఇంటింటికీ తాగునీరు అందాలనే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గూగుల్ మీట్‌లో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, సంబంధిత ఎంపీడీవోలు, ఎంపీవోలు, మిషన్ భగీరథ అధికారులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మంత్రి కొండా సురేఖను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్, జూన్ 22: జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండా సురేఖను నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్ శనివారం సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నర్సాపూర్ నియోజకవర్గ సమస్యలు, అభివృద్ధికి నిధుల కేటాయింపుపై చర్చించారు. వీరితో నియోజకవర్గ ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఇందిరాగాంధీ స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీలు

మెదక్ అర్బన్, జూన్ 22: అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారుడు పీకే బెనర్జీ జయంతిని పురస్కరించుకుని ఆలిండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ గ్రాస్ రూట్ డెవలప్‌మెంట్ డేను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ అవుట్‌డోర్ స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. 11 నుంచి 13 ఏండ్లలోపు బాలికలు, 14 నుంచి 16 ఏండ్లలోపు బాలికలు, 40 ఏండ్లు పైబడిన పురుషులు ఈ పోటీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గోపాల్‌గౌడ్, రామచందర్, బాలకృష్ణ, క్రీడాకారులు పాల్గొన్నారు.

కత్తెర పురుగుతో అప్రమత్తంగా ఉండాలి

కత్తెర పురుగును పరిశీలిస్తున్న ఏడీఏ వసంత సుగుణ, ఏవో హరిప్రసాద్

మొక్కజొన్నలో కత్తెర పురుగు

చేగుంట, జూన్ 22: కత్తెర పురుగుతో అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ వసంతసుగుణ, చేగుంట ఏవో హరిప్రసాద్ తెలిపారు. మండలంలోని మక్కరాజిపేటలో మొక్కజొన్న పంటను శనివారం పరిశీలించారు. మొక్కజొన్నలో సోకిన కత్తెర పురుగు ఉధృతిని పరిశీలించారు. కత్తెర పురుగు నివారణకు తీసుకునే జాగ్రతలను రైతులకు వివరించారు. వారితో ఏఈవో మాధవి ఉన్నారు.

కాళేశ్వరం కాల్వను పూర్తిగా రద్దు చేయాలి

నర్సాపూర్‌లో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న రైతులు

నర్సాపూర్, జూన్ 22: పంట భూములను కాళేశ్వరం కాల్వ కోసం కోల్పోతున్నామని, వెంటనే కాల్వ నిర్మాణాన్ని పూర్తిగా రద్దు చేయాలని చిన్నచింతకుంట గ్రామ రైతులు డిమాండ్ చేశారు. కొండపోచమ్మ నుంచి సంగారెడ్డి వరకు వెళ్తున్న కాల్వ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోతున్న చిన్నచింతకుంట, చిప్పల్‌తుర్తి గ్రామాల రైతులతో ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాల్వను రద్దు చేయాలంటూ చిన్నచింతకుంట రైతులు నర్సాపూర్‌లోని రైతువేదిక ఎదుట గల ప్రధాన రహదారిపై బైఠాయించారు. అనంతరం రైతు మహేశ్‌గౌడ్, తదితరులు మాట్లాడుతూ చిన్నచింతకుంట గ్రామంలోని 48.08 ఎకరాల భూమి కాల్వ కోసం కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పదేండ్లలో పట్టణికీకరణలో భాగంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, సాగునీటికి కాకుండా తాగునీటికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రైతుల కోరిక మేరకు కాల్వ నిర్మాణాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల అభిప్రాయాలను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని ఆర్డీవో, పోలీసులు హామీ ఇచ్చారు. దీంతో రైతులు ధర్నాను విరమించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపాలన సేవా కేంద్రంలో దరఖాస్తులను పరిశీలిస్తున్న జడ్పీ సీఈవో ఎల్లయ్య

అల్లాదుర్గం, జూన్ 22: ఎంపీపీ కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రాన్ని జడ్పీ సీఈవో సీహెచ్ ఎల్లయ్య, డిప్యూటీ సీఈవో రంగాచారి శనివారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ప్రజాపాలన సేవా కేంద్రంలో ప్రజలు తమ దరఖాస్తులు పరిశీలించి, పథకాలు అమలు కాని వారు సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. వారితో ఎంపీడీవో శంకర్, జూనియర్ అసిస్టెంట్ సజ్జాద్ అలీ, ఆపరేటర్లు నరేందర్,లక్ష్మణ్ ఉన్నారు.

నర్సాపూర్‌లో..

నర్సాపూర్, జూన్ 22: నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మధులత మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణకు ఎంపీ కార్యాలయంలో ప్రజాపాలన కౌంటర్ ఏర్పాటు చేశామన్నారు. కొత్తగా దరఖాస్తు చేసుకునేవారు లేదా పాత దరఖాస్తులో మార్పులు, చేర్పులు చేసుకునే వారు ఇక్కడ సమర్పించాలన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

'రేణుకా ఎల్లమ్మ' వీధి నాటకం ప్రదర్శన

తుజాల్‌పూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మదేవి వీధి నాటకం ఆడుతున్న గ్రామస్తులు

నర్సాపూర్, జూన్ 22: మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో గాలి లక్ష్మీనారాయణ సహకారంతో రేణుకా ఎల్లమ్మ దేవి వీధి నాటకాన్ని శుక్రవారం రాత్రి ప్రదర్శించారు. ఈ నాటకంలో శంకరునిగా అనిల్‌కుమార్, పార్వతిగా సంసాన్, ఎల్లమ్మగా యాదగిరి, పరుశరాముడిగా అంజాగౌడ్, కార్తికరాజులుగా రాజు, రవి, పంతులుగా గాలి మురళి, బ్రహ్మదేవుడిగా గాలి లక్ష్మీనారాయణ వేశాలు ధరించారు. అంతరించిపోతున్న వీధి నాటకాలను ప్రదర్శించడం సంతోషంగా ఉందని పలువురు ప్రశంసించారు.

మెదక్‌లో కొనసాగుతున్న ఆర్టీసీ డ్రైవర్ల సమ్మె

మెదక్ అర్బన్, జూన్ 22: మెదక్ ఆర్టీసీ డిపో మేనేజర్ వేధింపులకు డ్రైవర్లు రెండో రోజు విధులు బహిష్కరించి, నిరసన తెలిపారు. ఆర్టీసీ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని మేనేజర్, సీఐ వేధింపులు ఆపాలని పేర్కొన్నారు. విధులు బహిష్కరించడంతో వివిధ రూట్లలో బస్సులు నడపకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.

బీసీ కులాల గణన చేపట్టాలి

మెదక్ అర్బన్, జూన్ 22: బీసీ కులాల గణన చేపట్టి, స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రెవెన్యూ కలెక్టర్ వెంకటేశ్వర్లుకు రాష్ట్ర అధ్యక్షుడు బూర్గుపల్లి కృష్ణయాదవ్ శనివారం వినతి పత్రం అందజేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు ముగిసినా బీసీ కులాల గణన చేపట్టికపోగా, సకాలంలో నిర్వహించాల్సిన సర్పంచ్ ఎన్నికలు వాయిదా వేయడంతో గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడుతున్నదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం, బీసీ కులాల గణన చేపట్టాలని కోరారు.

మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య

అల్లాదుర్గం, జూన్ 22: భర్తతో గొడవపడిన భార్య తల్లిగారింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన భర్త ఆత్మహత్య చేసుకున్న ఘటన అల్లాదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ముస్లాపూర్‌లో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ముస్లాపూర్ గ్రామానికి చెందిన తుర్పటి దుర్గయ్య(40), భార్య 15 రోజుల క్రితం గొడవపడి తన తల్లిగారింటికి వెళ్లిపోయింది. దీంతో కొన్ని రోజులుగా మనస్తాపం చెందిన దుర్గయ్య శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి అన్న కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడికి ఒక కొడుకు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

మల్లన్న ఆలయంలో హోమం

మెదక్‌రూరల్, జూన్ 22: మంబోజిపల్లి కొయ్యగుట్టపై కొలువు దీరిన మల్లికార్జున స్వామి ఆలయంలో ఏరువాకపౌర్ణమి పురస్కరించుకుని మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు, హోమం, భజనలు చేశారు. భక్తులు స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

ఆలయంలో హోమం చేస్తున్న భక్తులు

మిని గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తుల గడువు పెంపు

మెదక్ అర్బన్, జూన్ 22: జిల్లాలోని కౌడిపల్లి, మెదక్ గిరిజన సంక్షేమ మినీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ గడువు జూలై 1వ తేదీ వరకు పొడిగించినట్లు ఆ సంస్థ ప్రాంతీయ సమన్వయకర్త సంపత్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటో తరగతిలో కొత్త అడ్మిషన్లు, రెండు నుంచి 5వ తరగతి వరకు పరిమిత సంఖ్యలో గల ఖాళీల కోసం సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని సూచించారు. మెదక్, కౌడిపల్లి మండలాలకు చెందిన గిరిజన బాలికలు జనన, కుల, ఆదాయ, స్టడీ సర్టిఫికెట్ తీసుకుని ఆయా పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సీబీఎస్ఈ విధానంలో విద్యా బోధన ఉంటుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

'బొగ్గు గనుల ప్రైవేటీకరణ'ను వెంటనే మానుకోవాలి

మెదక్ అర్బన్, జూన్ 22: సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే మానుకోవాలని సీఐటీయూ కార్యదర్శి, ఉపాధ్యక్షుడు బస్వరాజు, ఏ.మల్లేశం డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మెదక్ పోస్టాఫీసు అంబేద్కర్ విగ్రహం దగ్గర సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. బీజేపీ 3వ సారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దూకుడుగా నిర్ణయాలు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, బాలమణి, కోశాధికారి నర్సమ్మ పాల్గొన్నారు.

మెదక్ పట్టణ సీఐ బదిలీ

మెదక్ అర్బన్, జూన్ 22: మెదక్ పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న దిలీప్‌కుమార్ బదిలీ అయ్యారు. మల్టీజోన్-1లో ఐజీపీకి రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పోలీస్‌స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్న సీఐలను బదిలీ చేసింది.

బోరు వేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ

శివ్వంపేట, జూన్ 22: మండలంలోని రెడ్యాతండా పంచాయతీలో గిరిజనులు పక్క పక్కనే బోరుతవ్వడంతో ఇరుకుటుంబాలు శనివారం ఘర్షణకు దిగాయి. గ్రామంలో బానోత్ కిషన్ అతని భూమిలో బోరు వేయిస్తుండగా పక్కనే ఉన్న పాలంలో తన బోరుకు దగ్గరగా మరో బోరు వేయడంతో ఇరువురు కుటుంబీకులు కొట్టుకున్నారు. అనంతరం ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేసుకున్నారు. దీంతో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

అల్లాదుర్గం, జూన్ 22: మండలంలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా అల్లాదుర్గ్, చిల్వేర, మాందాపురం, ముప్పారం గ్రామాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శివాజీ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఉదయం 11 నుంచి 2 గంటల వరకు వెంకట్రావ్‌పేట సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం వెంకట్రావ్‌పేట, రెడ్డిపల్లి, చేవెళ్ల, బహిరందిబ్బ, ఇటిక్యాల గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఏఈ అన్నారు. వినియోగదారులు విద్యుత్ అధికారులకు సహకరించాలని కోరారు.

పోచమ్మ ఆలయం ముస్తాబు

నిజాంపేట, జూన్ 22: నిజాంపేటలో ఆదివారం నిర్వహించనున్న బోనాలు, వన భోజనాల కార్యక్రమానికి పోచమ్మ ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఏటా నిర్వహిస్తున్న ఈ పండుగకు మాల కులస్తులు భారీగా తరలివచ్చి పోచమ్మకు బోనాలు సమర్పిస్తారు.

రిటైర్డ్ ఎంఈవో మృతి

లక్ష్మారెడ్డి(ఫైల్)

రామాయంపేట, జూన్ 22: మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఎంఈవో లక్ష్మారెడ్డి(65) శనివారం మృతి చెందారు. లక్ష్మారెడ్డి మృతిపై టీపీటీఎఫ్ జిల్లా నాయకులు, జేఏసీ మెంబర్ జంగం రాంచంద్రం, ఇతర ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంతాపం తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముత్యాలు (ఫైల్)

మనోహరాబాద్, జూన్ 22: కూతురిని చూసేందుకు బయలుదేరిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన తూప్రాన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎస్సై శివానందం తెలిపిన వివరాల ప్రకారం.. మనోహరాబాద్ మండలం తుపాకులపల్లికి చెందిన ఏశం ముత్యాలు, గజ్వేల్ మండలం చిగుర్‌పల్లిలో తన కూతురును చూసేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. మార్గ మధ్యలో తూప్రాన్ వైపు వస్తుండగా ఇమాంపూర్ శివారులో వెనుక నుంచి వస్తున్న లారీ, కారును ఢీకొన్నది. దీంతో కారు, ముత్యాలు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నది. ఈ ప్రమాదంలో మృత్యాలు అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివానందం తెలిపారు.

కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందాం: ఎంపీపీ

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నార్సింపేట భిక్షపతి

రామాయంపేట, జూన్ 22: మండల అభివృద్ధికి అందరం కలిసికట్టుగా ఉందామని ఎంపీపీ నార్సింపేట భిక్షపతి అన్నారు. శనివారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వివిధ పద్దులపై సభలో ప్రస్తావించి సభ దృష్టికి తెచ్చి సభ్యుల సమక్షంలో తీర్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు నేతృత్వంలో అధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేద్దామన్నారు. సమావేశంలో వైస్ ఎంపీపీ స్రవంతి, ఎంపీడీవో షాజులుద్దీన్, ఎంపీటీసీలు నాగులు, లత, బుజ్జి, భాగ్యమ్మ, జ్యోతి, కార్యదర్శులు శ్యామల, పద్మ, మహేందర్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, టైబెల్టులు పంపిణీ

నర్సాపూర్/శివ్వంపేట, జూన్22: నర్సాపూర్ మండలంలోని రెడ్డిపల్లిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మాజీ ఉప సర్పంచ్ అశోక్‌గౌడ్ శనివారం స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణీ చేశారు. శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్ల, చెన్నాపూర్, టిక్యదేవమ్మగూడతండాలోని విద్యార్థులకు అగర్వాల్ సమాజ్(శేరిలింగంపల్లి బ్రాంచ్)కు చెందిన సంఘు సేవకురాలు పద్మావతి బ్యాగులు, టై, బెల్టులు అందజేశారు.

యువకుడి అదృశ్యం

మహ్మద్ జాకీర్

శివ్వంపేట, జూన్ 22: యువకుడు అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోమారం గ్రామంలో శనివారం జరిగింది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గోమారం గ్రామానికి చెందిన మహ్మద్ జాకీర్ ఇంటి వద్ద ఖాళీగా ఉంటున్నాడు. ఈ నెల 20న తన తండ్రి ఏదైనా పని చూసుకో అని మందలించాడు. అదే రోజు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయాడు. తెలిసినవారు, బంధువుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. తండ్రి మహ్మద్ షఫీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజలు

మనోహరాబాద్, జూన్ 22: మండలంలోని కాళ్లకల్ శివారులో గల దత్తాత్రేయ దేవాలయంలో శనివారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. హైదరాబాద్‌కు చెందిన భక్తుడు శ్యామ్‌యాదవ్ అన్నదానం చేశారు. పూజల్లో మాజీ సర్పంచ్ మల్లేశ్ ముదిరాజ్, అరుణ్, నర్సింగ్‌రావు, సుదర్శన్, డీఎన్ రాజు, సుధాకర్, శ్రీశైలం పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, జూన్ 22: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన చిన్నశంకరంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. ఎస్సై నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఏడిప్పల్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మెదక్-చేగుంట రహదారిపై నడుచుకుంటూ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లేవు. అతడి వయస్సు సుమారు 45 నుంచి 50 ఏండ్ల మధ్య ఉంటుంది. మృతదేహాన్ని రామాయంపేట దవాఖానకు తరలించారు.

రైల్లోంచి కిందపడి వ్యక్తి మృతి

చేగుంట, జూన్ 22: నడుస్తున్న రైలు నుంచి గుర్తు తెలియని వ్యక్తి కిందపడి మృతి చెందిన ఘటన చేగుంట మండలం వడియారం మాసాయిపేట రైల్వే స్టేషన్ల మధ్య శనివారం చోటుచేసుకున్నది. కామారెడ్డి రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వడియారం, మాసాయిపేట రైల్వే స్టేషన్ల మధ్య రైలు నుంచి ఓ గుర్తు తెలియని వ్యక్తి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వయస్సు సుమారు 43 వరకు ఉంటుందని రైల్వే పోలీసులు తెలిపారు. స్థానికుల సమాచారంతో ఈ విషయం తెలుసుకున్న కామారెడ్డి రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలి

రామాయంపేట, జూన్ 22: పెండింగ్ చలాన్లను వెంటనే చెల్లించాలని, లేకుంటే కేసులు నమోదు చేస్తామని జిల్లా రోడ్డు రవాణా అధికారి వెంకట్‌స్వామి పేర్కొన్నారు. శనివారం రామాయంపేటలో వాహనాల తనిఖీని చేపట్టి, చలాన్లున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు ఉధృతి

చేగుంట, జూన్ 22: కత్తెర పురుగుతో అప్రమత్తంగా ఉండాలని ఏడీఏ వసంతసుగుణ, చేగుంట ఏవో హరిప్రసాద్ తెలిపారు. మండలంలోని మక్కరాజిపేటలో మొక్కజొన్న పంటను శనివారం పరిశీలించారు. మొక్కజొన్నలో సోకిన కత్తెర పురుగు ఉధృతిని పరిశీలించారు. కత్తెర పురుగు నివారణకు తీసుకునే జాగ్రతలను రైతులకు వివరించారు. వారితో ఏఈవో మాధవి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★Corel Draw Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.

NT-97639-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న ఒప్ప